



ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక


VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

శుక్రవారం,ఫిబ్రవరి 6 - 2025



# మునిసిపల్ ఎన్నికల వేళ .. అంతా డిజిటల్‌మాయా..



- సోషల్ మీడియా వేదికగా అభ్యర్థుల దూకుడు
- సంప్రదాయ ప్రచారానిక తోడు టెక్నాలజీ వాడకం
- అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రచారం
- పాత తరం నేటి తరం మధ్య స్పష్టమైన మార్పు

2లో

## పల్లెలకు కేంద్రం ఊరట..
## రూ.250 కోట్లు విడుదల..



-15వ ఆర్థిక సంఘం నిధులకు లైన్ క్లియర్

2లో

## మేడారం ..
## హుండీ లెక్కింపు ప్రారంభం..

-ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రి సురేఖ హాజరు

- మొదటి రోజు ఆదాయం 2.49 కోట్లు



2లో

# మున్సిపల్ ఎన్నికల వేళ అంతా డిజిటల్ మాయ

**సోషల్ మీడియా వేదికగా అభ్యర్థుల దూకుడు**

**సాంప్రదాయ ప్రచారాలకుతోడు టెక్నాలజీ వాడకం**

**అతితక్కువ కాలంలో ఎక్కువ ప్రచారం**

**పాత తరం, నేటి తరం లీడర్లకు మధ్య స్పష్టమైన మార్పు**

**ప్రచారం లో డిజిటల్ మాయ**



**వరంగల్ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి05(విజన్ ఆంధ్ర):** ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు రోజులు గడిచేకొద్దీ మస్తు అప్డేట్ అవుతున్నారు. కాలానికి అనుగు ణంగా టెక్నాలజీని వాడుకుంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సాంప్ర దాయ ప్రచారానికి తోడు డిజిటల్ ప్రచారాన్ని వాడుకుంటూ అతితక్కువ కాలంలో ఎక్కువ క్యాంపెయిన్ చేయగలు గుతున్నారు. వార్డు స్థాయిలో పోటీచేసే అభ్యర్థుల నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు పోటీచేసేవారు ఏ ఒక్కరు తగ్గేదేలే అంటున్నారు. సోషల్ మీడియా అన్నివర్గా లకు అందుబాటులో ఉండడంతో ఆ వేదికగా అభ్యర్థులు తమ వాణిని వినిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ మూలన విన్నా అంతా మున్సిపల్ ఎన్నికల హడావిడే కనిపి స్తోంది. ఇక ఇటీవలో నామినేషన్ల [illegible] ముగియడంతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించేందుకు సిద్ధమయ్యారు. రెగ్యూలర్ గా వార్డుల్లో ప్రచారాలతో పాటు డిజిటల్ ప్రచారాలపై ఫోకస్ పెట్టారు. అందుకు సోషల్ మీడయాను సద్వినియోగం చేసుకొని నేరుగా ఓటర్ల ఫోన్లలోనే వీడియోలు, ఫోటోల రూపంతో చేరువవుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గతంలో అనుసరించే సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా డిజిటల్ ప్రచారానికి పెద్దపీట వేస్తున్నారు. సోషల్ మీడియాను ప్రధాన ఆయుధంగా మలుచుకొని స్మార్ట్ క్యాంపెయినింగ్ కు శ్రీకారం చుడుతున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టా మొదలగు మాధ్యమాల్లో పోస్టులు చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. తమను గెలిపిస్తే చేపట్టే అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా వీడియోలు రూపొందిస్తున్నారు. అలాగే గతంలో ఆయా పార్టీల అధికారంలో ఉండగా చేసిన పనులను గుర్తు చేస్తున్నారు. డిజిటల్ ప్రచారంతో ఖర్చు తక్కువ ప్రచారం ఎక్కువ కావడంతో అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. దాదాపు కుటుంబంలో ప్రతిఒక్కరికి మొబైల్ ఫోన్లు ఉండడంతో ఎన్నికల ప్రచారానికి అనుకూలంగా మారింది. కంప్యూటర్, మొబైల్ సాయంతో రూపొందించిన సందేశాలను ఒకేసారి వందల మందికి పంపే అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇక మొత్తం వ్యవహారం నడిపించేందుకు ఒకరు, ఇద్దరిని ప్రత్యేకంగా నియామకం చేసుకుంటున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వారికి కొంత మొత్తం నగదు చెల్లిస్తున్నారు. రోజువారీ ముందస్తు ప్రచార వివరాలు, నిర్వహిస్తున్న క్యాంపెయినింగ్ అంశాలను వీరు అభ్యర్థుల సోషల్ మీడియాలో పోస్టులు చేయడంతో పాటు... కార్యకర్తలకు పంపి ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ అభ్యర్థులకు అరచేతిలోనే ప్రచారాస్త్రంగా డిజిటల్ మీడియా మారిపోయింది. గతంలో పత్రికలు, లోకల్ టీవీల్లో యాడ్ల రూపంలో ప్రచారంతో పాటు ప్రత్యేక వాహనాలను తయారుచేసుకుని ప్రచారాలు చేసేవారు. దశాబ్దం క్రితం వరకు గోడలకు వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్లు, బ్యానర్లతో కూడా ప్రచారం జరిగేది. ఇప్పుడు అలాంటి ప్రచారాలు తక్కువైపోయాయి. పూర్తిగా డిజిటల్ ప్రచారం వైపే అభ్యర్థులు మొగ్గుచూపుతూ దాదాపుగా సక్సెస్ అవుతున్నారు.

# పల్లెలకు కేంద్రం నిధులు

**రూ. 259 కోట్ల నిధులు విడుదల**

**15వ ఆర్థిక సంఘం నిధులకు లైన్ క్లియర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి05(విజన్ ఆంధ్ర) :** తెలంగాణ లోని గ్రామ పంచా యతీలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. సుదీర్ఘ కాలంగా నిలి చిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తొలి విడతగా రాష్ట్రానికి రూ. 259.36 కోట్ల నిధులను మంజూరు చేసింది. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు ఈ నిధులు వెన్నుముకగా నిలవనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించకపోవడంతో గత రెండేళ్లుగా ఈ నిధుల విడుదల నిలిచిపోయింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. ప్రజలచే ఎన్నికైన పాలకవర్గాలు ఉన్నప్పుడే ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమ అవుతాయి. ఇటీవలే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిసి, కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో నిధుల విడుదలకు ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి.

**-మార్గం సుగమం**

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నిధుల విడుదల కోసం నిరంతరం కేంద్రంతో సంప్రదింపులు



జరిపారు. ఢిల్లీ పర్యటనల్లో కేంద్ర మంత్రులను కలిసి గ్రామాల ఆర్థిక పరిస్థి తిని వివరించడం, పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు సాంకేతిక ప్రక్రియను వేగవంతం చేయడంతో ఈ నిధులు విడుదల య్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం తెలంగాణకు కేంద్రం నుంచి మొత్తం రూ.3,000 కోట్ల వరకు నిధులు అందాల్సి ఉంది. ప్రస్తుతం విడుదలైన రూ.259.36 కోట్లు కేవలం తొలి విడత మాత్రమేనని అధికారులు తెలిపారు. మిగిలిన పెండింగ్ నిధులను కూడా మార్చి 31లోగా దశలవారీగా విడుదల చేయాలని మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల వంటి అత్యవసర పనుల కోసం ఈ నిధులను వినియోగిం చుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది.

## మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం



**వరంగల్ /హనుమకొండ. ఫిబ్రవరి05(విజన్ ఆంధ్ర) :** హనుమకొండలోని తిరుమల, తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో మేడారం సమ్మక్క సారక్క వనదేవతల హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా హాజరై హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, మేడారం జాతరకు దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు సమర్పించిన కానుకల పూర్తిస్థాయి భద్రతా చర్యలు, పారదర్శక విధానాలతో లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. 200 మంది అధికారులు. 300 మంది వాలంటీర్లతో భారీ భద్రత మధ్య కౌంటింగ్ ప్రక్రియ సాగుతోందన్నారు. హుండీ లెక్కింపు ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల సమక్షంలో నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసానికి ఎలాంటి లోటు లేకుండా, ప్రతి రూపాయి జాగ్రత్తగా లెక్కించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి కొండా సురేఖ తెలిపారు మేడారం జాతరలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 828 హుండీలను దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. కౌటింగ్ ప్రక్రియ పది రోజుల పాటు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఓడిబియ్యం, బెల్లం, కొబ్బరి నీళ్లతో కరెన్సీ తడిచినందున వాటిని లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాగా మొదటి రోజు 125 హుండీలు లెక్కించగా రూ.2.50 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగినందున ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత, ఆదివాసీ పూజారులు, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# జీవనోపాదుల కల్పనకు కృషి చేయాలి

ఉపాధి హామీ పనులకు కూలీలను ప్రోత్సహించాలి

మహిళా శక్తి, ఉపాధి భరోసా పథకాలను వినియోగించుకోవాలి

వివో భవనాల నిర్మాణానికి జిపి తీర్మానం ఇవ్వాలి

**పర్వతగిరి ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర ):** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలతో స్వయం సహాయక బృందాల మహిళలను జీవనోపాదులను పెంపొందించుకొని ఆస్తుల కల్పనకు వివో ఏలు కృషి చేయాలని పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. గురువారం ఎంపీడీవో సమావేశ మందిరంలో మదర్ తెరిస్సా మండల సమైక్య ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల సహాయకులకు ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్, లకుపతి దీదీ అనే అంశాలపై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. మహిళా సంఘాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రాయితీ రుణాల పై సభ్యులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించుటకు వివోఏలు కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులకు కూలీలను ప్రోత్సహించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి, ఉపాధి భరోసా పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపిఎం రాజీర్, ఏపీఎం ట్రైనర్ కిరణ్, మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు స్వప్న, ఫరీదా రజిత, సీసీలు గోలి కొమురయ్య వర్కాల సుధాకర్ దేవేంద్ర, పర్వతగిరి నెక్కొండ వివోఏలు జోత్స్న సంధ్య లావణ్య సంకినేని మహేశ్వరి నాంపల్లి మౌనిక అరుణ రాజయ్య ఐలయ్య యాకస్వామి విజేందర్ ఎమ్మెస్ సిబ్బంది రాధిక అరుణ ఎఫ్ఈసి శ్రీనివాస్ స్వప్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పీఎంఈ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# యువతే జాతీయ ఐక్యతకు పునాది

## - వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి05(విజన్ ఆంధ్ర) :** దేశంలోని విభిన్న సంస్కృతుల మధ్య వారధిగా యువత నిలవాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని యూత్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన మై భారత్ -- వరంగల్ ఆధ్వర్యంలో, యువజన వ్యవహారాలు ఙ క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమాని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన 40 మంది యువతీ యువకులతో పాల్గొన్నారు. వీరికి ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలపై అవగాహన కల్పించనున్నారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... భారతదేశం అనేక భాషలు, మతాలు, సంస్కృతులతో కూడిన మహా సమాఖ్య దేశమని అన్నారు. ఈ వైవిధ్యాన్ని బలంగా మార్చే బాధ్యత యువతదేనని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల యువతతో కలిసి మెలిసి ఉండటం ద్వారా పరస్పర గౌరవం, అవగాహన పెరుగుతుందని చెప్పారు. యువతలో ద్వేష భావాలు పెరగకుండా, ఐక్యత, సహన భావాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎంపీ స్పష్టం చేశారు. స్వామి



వివేకానందుల ఆదర్శాలు యువతకు దిశానిర్దేశకమని, దేశభవిష్యత్తును మలిచే శక్తి యువతకే ఉందని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించి తెలంగాణ వారసత్వాన్ని తెలుసుకోవాలని యువతకు సూచించారు. వివిధ సంస్కృతుల అనుభవ మార్పిడి ద్వారా జాతీయ సమైక్యత మరింత బలపడుతుందని అన్నారు.

అలాగే, 'మేర యువభారత్' వేదికగా సేవలందించిన యువజన నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎదగడం గర్వకారణమని పేర్కొంటూ, ఇటీవల సర్పంచులు, ఉప సర్పంచులుగా ఎన్నికైన వారిని ఎంపీ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిడెంట్ ఆర్కియాలజీ ఇంజనీర్ కృష్ణ చైతన్య, ఆర్డీవో రాథోడ్ రమేష్, డిప్యూటీ డైరెక్టర్ మేర యువభారత్ అన్వేష్ చింతల, మధు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటాం

## మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు



**పర్వతగిరి, ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోట్ల యాకయ్య అనారోగ్యం తో మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు వార్డు సభ్యులు తుంగ రాజు, ఇస్లావత్ హరీష్, బోట్ల వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సముద్రాల రాజయ్య, రంగు కుమార్, నరెడ్ల చంద్రయ్య, పుల్లూరి సారయ్య, అంబటి కుమార్, అర్శం కుమార్, అక్కల రాజు, పొకల మధుకర్, బందారపు రంజిత్, మెడిశెట్టి శ్రీనివాస్, దుండి హరీష్, పరామర్శించారు. పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నేతల పరామర్శ

**పర్వతగిరి, ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, ఎనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు గురువారం కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ నెంబర్ బొట్ల యాకయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుమారులు శ్రీకాంత్, ప్రశాంత్ లను పరామర్శించి ఆర్థిక సాయం అందించినారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్,వార్డ్ నెంబర్స్ జనగం వెంకన్న, రంగు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి వెంకన్న, బుద్దే కుమారస్వామి,నర్సయ్య, సిరికొండవెంకటేశ్వర్లు,భాస్కర్ నాయక్, చిదురు మల్లేశం, తిరుపతి, నాగుల బాబు, బొట్ల కనకరాజు, చిన్నపెల్లి నిరంజన్, చింతకుంట్ల రమేష్, జంగా శ్రీశైలం, ఆర్షం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

